జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా

పత్రికా ప్రకటన

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తెలంగాణ మోడల్ పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు మరియు మోడల్ పాఠశాలల ఎక్స్-ఆఫీషియో ప్రాజెక్ట్ డైరెక్టర్, తెలంగాణ, వారి లేఖ Rc.No.376/A2/A3/TGMS/2025, తేదీ: 20.10.2026లో జారీ చేసిన సూచనల మేరకు ఈ ప్రక్రియ చేపట్టబడుతుంది.

ప్రభుత్వం రాష్ట్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలల్లో ప్రతి పాఠశాలకు ఒక్కొక్కటి చొప్పున ఆర్ట్ టీచర్, యోగా టీచర్, కంప్యూటర్ టీచర్ మరియు లైబ్రేరియన్ పోస్టులు కలిపి మొత్తం నాలుగు (4) అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది. ఈ నియామకాలు 01.11.2026 నుండి 31.03.2027 వరకు లేదా వాస్తవ అవసరం ముగిసే వరకు, ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటి వరకు మాత్రమే వర్తిస్తాయి. ఇప్పటికే ఉన్న లేదా కొత్త అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా మాత్రమే నియామకాలు చేపట్టబడతాయి.

పాఠశాల వారీగా ఖాళీలు ఈ విధంగా కలవు .

Sl. No.	Name of the TGMS	Art Teacher	Yoga Teacher	Computer Teacher	Librarian	Total
1	TGMS Asifabad	1	1	1	1	4
2	TGMS Sirpur-U	1	1	1	1	4
Total		**2**	**2**	**2**	**2**	**8**

పోస్టుల వివరాలు, విద్యార్హతలు, వయోపరిమితి మరియు నెలవారీ పారితోషికం:

Sl.No.	Name of the Post	Prescribed Educational Qualifications	Age Limit	Monthly Remuneration
1	Art Teacher	MFA/BFA in Applied Art, Painting, Sculpture, Commercial Arts, Print Making and Animation.	Minimum 21 years – Maximum 44 years	Rs.22,750/-
2	Yoga Teacher	Graduation and Diploma in Yoga / Degree in Yoga / B.P.Ed. with Yoga specialization.	Minimum 21 years – Maximum 44 years	Rs.22,750/-
3	Computer Teacher	Master's or Bachelor's Degree in Computer Science, IT, B.Tech/B.E, MCA, BCA, B.Sc. Computers or B.Com. (Computers).	Minimum 21 years – Maximum 44 years	Rs.22,750/-
4	Librarian	Master's or Bachelor's Degree in Library Science / Library and Information Science (BLib.Sc./BLi.Sc.) from a recognized University.	Minimum 21 years – Maximum 44 years	Rs.19,500/-

పై అర్హతలు కలిగిన అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు నమూనాలో తమ దరఖాస్తులను సమర్పించాలి. దరఖాస్తుతో పాటు విద్యార్హత ధ్రువపత్రాలు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, గుర్తింపు పత్రం, అనుభవ ధ్రువపత్రం (ఉంటే), ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటో మరియు ఇతర సంబంధిత ధ్రువపత్రాల స్వీయ ధృవీకరించిన ప్రతులను జతపరచాలి.

ముఖ్య గమనిక: ఈ నియామకాలు పూర్తిగా అవుట్‌సోర్సింగ్ విధానంలో మాత్రమే చేపట్టబడతాయి. వీటి ద్వారా అభ్యర్థులకు క్రమబద్ధమైన ప్రభుత్వ ఉద్యోగ నియామక హక్కు కలుగదు. అభ్యర్థులు నిర్దేశించిన విద్యార్హతలు, వయోపరిమితి, అర్హతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

దరఖాస్తుల సమర్పణ చివరి తేదీ: 8 [illegible] 12/11/2025

దరఖాస్తు సమర్పించవలసిన స్థలం: జిల్లా విద్యాశాఖ కార్యాలయం కుమరంభీం ఆసిఫాబాద్ idoc S-17

సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8331838345

ఈ క్రింది website ద్వారా ఆన్లైన్ లో అప్లై చేసుకోగలరు చేసుకోగలరు https://asifabad.telangana.gov.in/ and Careers.kbasifabad.in మరియు ఆఫ్లైన్ ద్వారా కూడ అప్లై చేసుకోవచ్చును . మరియు హార్డ్ కాపీస్ జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయంలో సమర్పించగలరు .దీనితో పాటు అప్లికేషన్ జత పరచనయినది .

విద్యాశాఖాధికారి
కుమరంభీం ఆసిఫాబాద్

గమనిక: నిర్ణీత గడువు తర్వాత అందిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు. ఎంపిక ప్రక్రియ రాష్ట్ర సమగ్ర శిక్ష మార్గదర్శకాలు మరియు నిర్దేశిత అర్హతల ప్రకారం నిర్వహించబడుతుంది.